

# నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

ఆదివారం 18 మే 2025 - పేజీలు 8


## తొమ్మిది రకాల పాఠశాలలకు కూటమి సర్కారు

# ఆమోదం..


- పలు ప్రాథమికోన్నత పాఠశాలలో ఉన్నత పాఠశాలలుగా అప్ గ్రేట్.
- ఈ విద్యా సంవత్సరం నుంచే ప్రారంభం
- జీవో 117 రద్దు... జీవో 19 విడుదల
- 1 నుంచి 10 వ తరగతి వరకు హై స్కూల్స్ లోనే నిర్వహణ
- భారీ కసరత్తు అనంతరం.
- కూటమి ప్రభుత్వం నిర్ణయం

విద్యా శాఖలో పునర్విభజన చేసి అందులో భాగంగా పాఠశాలలను తొమ్మిది రకాలుగా విభజిస్తూ ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఈ విధానం అమలులోకి రానుంది. ఈ విధానాన్ని అమలు చేయటానికి ప్రభుత్వం ఇప్పటికే విద్యా శాఖ ఉన్నతాధికారులతో సమీక్షించి ఈ నిర్ణయం తీసుకుంది. జాతీయ విద్యా విధానం అమల్లో భాగంగా గత ప్రభుత్వం 117 జీవోను శారీ చేసింది. అప్పట్లో 3, 4, 5 తరగతులను హైస్కూల్లో విలీనం చేయటం పట్ల. పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. దీనిని ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు అప్పట్లో తీవ్రంగా వ్యతిరేకించాయి. ప్రస్తుతం అధికారుల్లో ఉన్న కూటమి ప్రభుత్వం ఈ 117 జీవోలు రద్దు చేసింది. దీనికి ప్రత్యామ్నాయంగా( పాఠశాలల వ్యవస్థీకరణ కోసం జీవో 19 నీ గత రెండు రోజుల క్రితం విడుదల చేసింది. దీంతో పాటు పాఠశాల విద్యలో పలు మార్పులు కూడా తీసుకురాబోతోంది. గత ప్రభుత్వం అమలు చేసిన ఆరు రకాల పాఠశాల స్థానంలో కూటమి ప్రభుత్వం తొమ్మిది రకాల పాఠశాలలకు ఊపిరి పోసింది. 3,4,5. తరగతులను ప్రాథమిక పాఠశాలలకు వెనక్కి పంపాలని నిర్ణయాన్ని కూటమి ప్రభుత్వం పక్కన పెట్టింది. ఇక 1 నుంచి10 తరగతి వరకు హై స్కూల్స్ లో నిర్వహించేందుకు అనుమతి ఇచ్చినట్లు తెలిసింది. ఇప్పటికే జిల్లాలో ఉన్న కొన్ని ప్రాథమికోన్నత పాఠశాలలను ఉన్నత పాఠశాలలుగా అప్ గ్రేడు చేశారు...

– గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

కూటమి ప్రభుత్వం విద్యా విధానంలో సరికొత్త మార్పులకు శ్రీకారం చుట్టింది. పాఠశాలల్లో విద్యను పునర్ విభజన చేసింది అందులో.భాగంగా తొమ్మిది రకాల పాఠశాలలకు ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఈ విధానం అమలులోకి రానుంది. ఈ మేరకు పాఠశాల విద్య ముఖ్య

మిగతా 3లో




## ప్రజా సమస్యలు పరిష్కరిస్తాను

### కేంద్రమంత్రి పెమ్మసాని, ఎమ్మెల్సీ ఆలపాటి వెల్లడి



తెనాలి, మేజర్ న్యూస్ : తెనాలి మండలంలోని బుర్రిపాలెం గ్రామంలో శనివారం నిర్వహించిన గ్రీవెన్స్ లో ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాజిద్ తో కలిసి గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ శనివారం వినతులు స్వీకరించారు.రైతు వారి సమస్యలు, డ్రైన్లు,

మిగతా 3లో

## గుంటూరు జి. జి .హెచ్. సమగ్ర అభివృద్ధికి చర్యలు

- కేంద్రమంత్రి పెమ్మసాని వెల్లడి
- నాట్కో సెమినార్ హాల్లో సమీక్ష
- తులసి రామచంద్ర ప్రభు సహకారంతో సర్వీస్ బ్లాక్ నిర్మాణం
- జి జి హెచ్ లో ఈ ఆఫీస్ అమలకు సాఫ్ట్వేర్ కంపెనీల సహకారం



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి లోని వైద్యసేవలపై రోగుల సంతృప్తి స్థాయిని మరింత మెరుగ్గా పెంచేలా అవసరమైన అన్ని చర్యలు పటిష్ట ప్రణాళికం తీసుకోవాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. శనివారం గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రిలోని నాట్కో సెంటరు సెమినార్ హాలులో జరిగిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్, జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఏ భార్గవ తేజ, శాసనసభ్యులు మహమ్మద్ నజీర్, బూర్ల రామాంజనేయులతో కలసి పాల్గొన్నారు. సమావేశంలో అజెండా

మిగతా 3లో

# రేషన్ బియ్యం ఇళ్ల వద్దనే పంపిణీ చేయాలి

## -తహసిల్దార్ రమేష్ కుమార్



**నూజెండ్ల, మేజర్ న్యూస్:** మండల పరిషత్ కార్యాలయంలో శని వారం డీలర్స్ మరియు ఎండీయూ ఆపరేటర్లకు సమీక్ష సమావేశంను తహసిల్దార్ రమేష్ కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్లి బియ్యం పంపిణీ చేయాలని సూచించారు. రేషన్ కార్డులు లేనివారు పెళ్లి అయినవారు రేషన్ కార్డు కోసం దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ బాల వెంకటేష్, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# సప్తతి పుస్తకాల ఆవిష్కరణ సభ

**- తెలుగు భాష సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఘనంగా పచ్చిపులుసు సూర్యనారాయణకు సత్కారం**



**గుంటూరు సిటీ, మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ,, కరీంనగర్ భవాని సాహిత్య వేదిక సంయుక్త ఆధ్వర్యంలో వైరాగ్యం ప్రభాకర్ సంపాద కత్వంలో వెలువడిన పహల్గాం, హాస్యవల్లరి, గద్వాల సోమన్న సప్తతి పుస్తకాల ఆవిష్కరణ సభ శుక్రవారం హైదరాబాద్ రవీంద్రభారతలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైరాగ్యం ప్రభాకర్ అధ్యక్షులుగా, ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు పుస్తకాలను ఆవిష్కరిం చారు. అనంతరం తెలుగు భాష సాంస్కృతక శాఖ, కరీంనగర్ భవాని సాహితీ వేదిక సంయుక్తంగా ఆవిష్కరించిన పెహల్గాం పుస్తకం సంకలనంలో దుర్ఘటన మీద 136 రచయితల రాసిన కవిత సంకలనలో గుంటూరు పట్టణానికి చెందిన సాహితీ ప్రియ పచ్చిపులుసు సూర్యనారాయణకు పెహల్గాం ఘటనపై తన మనోభావాలను కవిత రూపంలో అందించి నందుకు సత్కరించి సన్మానం చేశారు. కార్యక్రమంలో డాక్టర్ మామిడి హరికృష్ణ, డాక్టర్ నామోజు బాలా చారి, డాక్టర్ కాంచనపల్లి గోవర్ధన్ రాజు, డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ సత్యనారాయణ స్వామి, నరసింహారావులు పాల్గొన్నారు. అనంతరం వంగరి అపూర్వ,పొర్ల అవంతికలు నిత్య ప్రదర్శన చేశారు.

# గ్రామ గ్రామాన బీట్ ద హీట్




నూజెండ్ల మేజర్ న్యూస్:- స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా "బీట్ ద హీట్ "ప్రోగ్రాం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో నిర్వహించి వేసవిలో ప్రజలు ఎండ తీవ్రత,వడగాలుల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై పంచాయతీరాజ్ ఏఈ అల్లా బక్షు సూచనలు చేయడం జరిగింది. అనం తరం స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కార్యక్రమం పై ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీవో ఆంజనేయరాజు, స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య, పంచాయతీ కార్యదర్శులు నాగూర్ లాలు, బాలకోటేశ్వరావు, సచివాలయ సిబ్బంది శివ కృష్ణారెడ్డి, శ్యామ్, ఎన్ఆర్ఈజీఏస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వీధి నాటకము ద్వారా ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం






**ఈపూరు, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో కేపీ ఈవెంట్స్ కళా బృందం తో వీధి నాటకముల ద్వారా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహనకార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమములో భాగముగా గుంటూరు లోని ఎటుకూరు రోడ్ పూల మార్కెట్ మరియు జిన్నా టవర్ హిమని స్వీట్స్ ఎదురు కూడలిలో వీది నాటకము ద్వారా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ క్షయ వ్యాధి సంబందం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి,కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ ఏక్ట్ 2017 గూర్చి ప్రజలకు కళా బృందం వారు చక్కగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో కొత్తపేట మహిళా మండలి ప్రాజెక్ట్ మేనేజర్ ఎం సురేంద్ర, రాణి, శివకుమారి బి. ఉషారాణి,శ్యామల,బి బాబురావు, ఏ మంగమ్మ, పీవీ రామ, హుస్సేన్బీ రమణ, తదితరులు పాల్గొన్నారు.

# దుగ్గిరాలలో ఘనంగా స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల గ్రామంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివ.స్ కార్యక్రమాన్ని శనివారం అధికారులు ,ప్రజాప్రతితులు ఘనంగా నిర్వహించారు .స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పంచాయతీ అధికారి. బివి సాయికుమార్ హాజరయ్యారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని బంగ్లా సమీపంలో ఉన్న చెత్త సేకరణ కేంద్రాన్ని పరిశీలించారు .తదనం తరం వర్మీ కంపోస్ట్ తో తయారైన ఎరువులను పరిశీలించారు .రిజిస్టర్ కార్యాలయం వద్ద ఉన్న తుంగభద్ర కాలువ అంచుల్లో శ్రమదానం చేశారు. చెత్తను సేకరించి పారిశుద్ధ్య కార్మికుల సే ట్రాక్టర్ పై పోశారు. అదేవిధంగా చిన్న పిచ్చి మొక్కలను, దట్టంగా పెరిగిన పిచ్చి మొక్కలను ప్రోక్లెన్ సహాయంతో తొలగించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కే. జవహర్ లాల్ నెహ్రూ ,పంచాయతీ కార్యదర్శి కె .వివేకానంద ,సర్పంచ్ బి. ఖుషి బాయ్ , గూడూరు వెంకటరావు ,ఉన్నం ఝాన్సీ రాణి, వల్లూరు నరసింహారావు, గద్దె వాసు ,కొంగర జోగేంద్ర ప్రసాద్, పిహెచ్సి వైద్యులు అబ్దుల్ రహమాన్, అంగన్వాడి సూపర్వైజర్ ఎన్. భవాని ,వెలుగు ఏపిఎం సురేష్, ఎపిఓ మధుబాల, పార్టీ నాయకులు తాడిబోయిన ఏడుకొండలు, భాస్కరరావు, ఎద్దు ప్రసాద్ బొజ్జ బాలు,, సచివాలయ సిబ్బంది డ్వాక్రా యానిమేటర్లు, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## బహిరంగంగా మద్యం సేవిస్తే కఠిన చర్యలు

**తాడేపల్లి, మేజర్ న్యూస్:**

బహిరంగంగా మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకుంటా మని తాడేపల్లి ఎస్ఐ ప్రతాప్ కుమార్ మందుబాబులను హెచ్చ రించారు. శనివారం మహానాడు సమీపంలోని కృష్ణానది లోకి వెళ్లే దారిలో రోడ్డు పక్కన మద్యం సేవిస్తున్న మందు బాబులకు కౌన్సిలింగ్ ఇచ్చి హెచ్చరించి అక్కడి నుంచి పంపించి వేశారు. మరోసారి ను దృష్టికి వస్తే కేసులు నమోదు చేస్తామని చెప్పారు. బహిరంగ మద్యపానం నిషేధమని తెలిపారు. తాడేపల్లి పట్టణ పరిధిలో బహిరంగ మద్యపాన నిషేధాజ్ఞలు అమల్లో ఉంటా యని చెప్పారు. రోడ్డు పక్కన మద్యం తాగి ఆపై వాహనాల నడిపి ప్రమాదాలకు గురికావద్దని మందుబాబులుకు సూచించారు.

## ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్:**

పిడుగురాళ్ల పట్టణంలో శనివారం రోజున స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా 12వ వార్డు నందు 7వ సచివాలయం నందు ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరంను నిర్వహించబడినది. ఈ వైద్యశా లకు వచ్చిన ప్రజలకు బీట్ ది హీట్ కార్యక్రమం వేసవికాలంలో ఎండ వేడిని తగ్గించటకై తీసుకోవలసిన జాగ్రత్తలు, ఆరోగ్య పరంగా తీసుకోవలసిన జాగ్రత్తలు, నివారణ చర్యలు, తీసుకోవ లసిన ఆహారము మొదలగు విషయములను వైద్యాధికారిణి డా. కె మేఘమాల వివరించారు. ఈ కార్యక్రమం అనంతరం స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర ్మం నందు 11వ,12వ వార్డు ఇన్ ఛార్జ్లు మొగిలి ఏడు కొండలు, వి రామకృష్ణ , వైద్య సిబ్బంది డి బాబు, సచివాలయ అడ్మిన్ చిహెచ్ వినయ్ కుమార్, ఆశా కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, శానిటేషన్ సెక్రటరీ జానీ భాష, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## వాతావరణ కాలుష్యాన్ని సృష్టించవద్దు. ఎం ఏ ఓ. పి శిరీష



**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** దుగ్గి రాల మండలంలోని రైతులు పండిం చిన మొక్కజొన్న,జొన్న పంటలను సాగు చేసిన నేపథ్యంలో రైతులు తమ ధాన్యాన్ని ఇంటికి తెచ్చుకున్న తదుపరి పంట అవశేషాలను తగలబెట్టడం వలన వాతావరణం దెబ్బతింటుందని మండల వ్యవసాయ అధికారి పి. శిరీష అన్నారు. మొక్కజొన్న, జొన్న పంటలకు నిప్పు పెట్టడం వలన నేల గట్టిపడుతుందని, మంట పెట్టి వదిలివేయడం వలన విపరీతంగా పొగతోపాటు, గాలి కాలుష్యం అవుతుం దని కావున అలాంటి చర్యలకు పాల్పడువద్దని రైతులకు శిరీష సూచించారు. ఇటీవల మండల పరిధిలోని గ్రామంలో సాగుచేసిన రైతుల పంట కాలము అయిపోయిన తదుపరి మంట పెట్టడం వల్ల పొగ, గాలి కాలుష్యం వలన రైతు గాయాలపాలై మృతి చెందిన విషయం విధితమేనని కావున రైతులు ఆర్థిక పరమైన నష్టాలు గురవుతున్నారని అటువంటి చర్యలకు పాల్పడవద్దన్నారు. మొక్కజొన్న ,జొన్న పంటల అవశేషాలను రోటరీ వెయిటర్ వేసి ఆ తదుపరి సింగిల్ సూపర్ ఫాస్ట్ చిమ్మడం వలన పంట అవశేషాలు కుళ్ళిపోయి భూమిలో కలిసి నేల కూడా సారవంతంగా ఉంటుందని అన్నారు. అదేవిధంగా రైతులకు అమరావతి పరిశోధన స్థానంలో, డి.కంపోజర్స్, ఏ. డికంపోజర్‌బిలు లభ్యం అవుతాయన్నారు. వాటిని రెండు వందల లీటర్లు నీటిలో కలిపి ఒకసారి రోటవేటర్ వేసిన తదుపరి పిచికారి చేసి మరల రోటవేటర్ వేసినట్లయితే భూమిలో త్వరగా కుళ్ళిపోవడం జరుగుతుందన్నారు. ఈ విధానా లను పాటించినట్లయితే భూమిలో సేంద్రియ కర్బను శాతం పెరుగుతుందని తదుపరి నేలలో నీటిని పట్టి ఉంచే గుణం పెరుగు తుందన్నారు. నత్రజని భాస్వరం వంటి రసాయనిగా ఎరుగుల వాడకం తగ్గుతుందని దుగ్గిరాల వ్యవసాయ అధికారి శిరీష అన్నారు.

## దుగ్గిరాల్లో ఘనంగా ప్రపంచ రక్తపోటు దినోత్సవ ర్యాలీ




**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** ప్రపంచ రక్తపోటు దినోత్సవంలో భాగంగా దుగ్గిరాల లోని ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం వైద్యాధి కారి ఇజాజ్ అబ్దుల్ రహమాన్ ఆధ్వర్యంలో ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు ప్రపంచ రక్త పోటు దినోత్సవ ర్యాలీ నిర్వహిం చారు. స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల ప్రత్యేక అధికారి బివి సాయికుమార్, గ్రామ సర్పంచి కృషి భాయ్, పంచాయతీ సెక్రటరీ, కె.వివేకానంద తెలుగుదేశం పార్టీ నాయ కులు పాల్గొని ప్రపంచ రక్తపోటు దినోత్సవం ర్యాలీలో పాల్గొన్నారు. రక్తపోటు అవగాహన మరియు ర్యాలీలో భాగంగా సకాలంలో రక్తపోటు నియంత్రణను పాటించినట్లయితే రక్తపోటు నుంచి దూరంగా ఉంటారనే. నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో రక్తపోటు పరీక్షలు చేసుకొని 30 రోజులు మందులు వాడుకుని పరీక్షలు చేసుకుని వ్యాధులకు దూరంగా ఉంటూ తమ ఆరోగ్యాలను కాపాడుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఎస్ సి వైద్యులు ,ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు దేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తొమ్మిది రకాల పాఠశాలలకు కూటమి సర్కార్ ఆమోదం..!

(మొదటి పేజీ తరువాయి)

కార్యదర్శి కోన హిధర్మస్య శశిధర్ ఇటీవల ఉత్తర్వులు జారీచేశారు. విద్యాశాఖ ఉత్తర్వులలో భాగంగా తొమ్మిది రకాల పాఠశాలలకు ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఈ విధానం అమలులోకి రానుంది. ఈ మేరకు పాఠశాల విద్య ముఖ్య కార్యదర్శి కోన శశిధర్ ఉత్తర్వులు జారీచేశారు. జాతీయ విద్యా విధానం అమలులో భాగంగా గత వైసీపీ ప్రభుత్వం 117 జీవోను విడుదల చేసింది. ఈ విధానంలో హైస్కూళ్లలో 3, 4, 5 తరగతులను విలీనం చేయడంపై తీవ్ర విమర్శలు వచ్చాయి. 117 జీవోను రద్దుచేయా లని ఆందోళనలు కూడా జరిగాయి. ఈక్రమంలో ప్రస్తుత కూటమి ప్రభుత్వం 117 జీవోను రద్దుచేసి ప్రత్యామ్నాయంగా పాఠశాలల పునర్ వ్యవస్థీకరణకు 19 జీవోను ఇటీవల విడుదల చేసింది. గత ప్రభుత్వంలోని ఆరు రకాల స్థానంలో ప్రస్తుత కూటమి ప్రభుత్వం తొమ్మిది రకాల పాఠశాలలకు ఊపిరిపోసింది. గత ప్రభుత్వంలో హైస్కూల్‌లో విలీనమైన 3, 4, 5 తరగతులను ప్రాథమిక పాఠశాలలకు వెనక్కు పంపాలని అందరూ డిమాండ్ చేశారు. దాన్ని పక్కనపెట్టి ప్రస్తుతం హైస్కూళ్లలో 1 నుంచి 10 తరగతుల వరకు నిర్వహణకు ప్రభుత్వం అనుమతించింది. జిల్లాలోని చాలా హైస్కూళ్లలో 1 నుంచి 10 తరగతులు నిర్వహించనున్నారు. జిల్లాలో ప్రాథమికోన్నత పాఠశాలలను ఉన్నత పాఠశాలలుగా అప్‌గ్రేడ్ చేశారు. ప్రభుత్వ మానస పుత్రికగా అమలులోకి వస్తున్న మోడల్ ప్రైమరీ స్కూళ్లకు హెచ్ఎం పోస్టులు ఇస్తున్నారు. ఈ పాఠశాలలకు ప్రాథమిక పాఠశాలల హెచ్ఎం(పీఎస్‌హెచ్ఎం) పోస్టులు కేటాయిస్తున్నారు. పీఎస్ హెచ్ఎం పోస్టులు సరిపోకపోతే ఆ పాఠశాలలకు మిగులు స్కూలు అసిస్టెంట్లను హెచ్ఎంలుగా నియమిస్తున్నారు.

**● ప్రభుత్వం తాజాగా అమలులోకి తెస్తున్న తొమ్మిది రకాల పాఠశాలలు ఇవీ..**

**శాటిలైట్ ఫౌండేషన్ స్కూల్ :** పూర్వ ప్రాథమిక (పీపీ1) పూర్వ ప్రాథమిక-2 (పీపీ2) పాఠశాలలు. వీటిని అంగన్‌వాడీ కార్యకర్తలు నిర్వహిస్తారు. ప్రాథమిక పాఠశాలలకు కిలోమీటరు కంటే ఎక్కువ దూరంలో ఉండే అంగన్‌వాడీ కేంద్రాలు శాటిలైట్ ఫౌండేషన్ స్కూళ్లుగా పనిచేస్తాయి.

**ఫౌండేషన్ స్కూల్ :** పీపీ1, పీపీ2లో 1, 2 తరగతులు నిర్వహిస్తారు. ఈ పాఠశాలలకు 1 నుంచి 30 మంది విద్యార్థులకు ఒక ఎస్జీటీ, 31 కంటే ఎక్కువ 60 మంది వరకు ఉంటే రెండు ఎస్జీటీ పోస్టులు కేటాయిస్తారు.

బేసిక్ ప్రైమరీ స్కూల్ : 1 నుంచి 5 తరగతులు. ఈ పాఠశాలలకు 1 నుంచి 20 మందికి ఒక ఎస్జీటీ, 21 నుంచి 60 మందికి రెండు ఎస్జీటీ ఆపైన ప్రతి 30 మందికి ఒక ఎస్జీటీని కేటాయిస్తారు.

**మోడల్ ప్రైమరీ స్కూల్ :** 1 నుంచి 5 తరగతులు. 59 మంది వరకు ఒక పీఎస్ హెచ్ఎం, 3 ఎస్జీటీలు, 60 నుంచి 150 మందికి 1 ఒక పీఎస్ హెచ్ఎం/ఎస్ఏ, నాలుగు ఎస్జీటీ పోస్టులు, ప్రతి 30 మందికి అదనంగా ఒక ఎస్జీటీని ఇస్తారు.

**ప్రాథమికోన్నత పాఠశాలలు :** 1 నుంచి 5 తరగతులకు బీపీఎస్/ఎంపీఎస్‌ల తరహాలో విద్యార్థుల సంఖ్యను బట్టి పోస్టులు ఇస్తారు. 6, 7, 8 తరగతులకు 1 నుంచి 10కి ఒక ఎస్ఏ, 11 నుంచి 20 మందికి రెండు ఎస్ఏలు, 31 నుంచి 140కి నాలుగు ఎస్ఏలు, 141 నుంచి 175కు ఐదు ఎస్ఏలను ఇస్తారు. మిగులు ఎస్ఏలు లేకపోతే ఎస్జీటీలను ఇస్తారు.

**హైస్కూలు (1 నుంచి 10 తరగతులు) :** 1నుంచి 5 తరగతులకు 10మందికి రెండు ఎస్జీటీలు, 11 నుంచి 30 వరకు మూడు ఎస్జీటీలు, 31 నుంచి 59 వరకు ఒక పీఎస్ హెచ్ఎం/ఎస్ఎ, 3 ఎస్జీటీలు ఇస్తారు. 6 నుంచి 10 తరగతులకు సెక్షన్లను బట్టి ఎస్ఏలను ఇస్తారు,

**హైస్కూళ్లు 6 నుంచి 10 తరగతుల వరకు :** సెక్షన్ల ఆధారంగా పోస్టులు కేటాయిస్తారు.

**హైస్కూల్ ప్లస్ 6 నుంచి 12 తరగతులు :** సెక్షన్ల ఆధారంగా పోస్టులు, 11, 12 తరగతులకు పీజీ విద్యార్హతలు ఉన్న వారు బోధిస్తారు.

**హైస్కూల్ ప్లస్ 1 నుంచి 12 తరగతులు :** ప్రాథమిక, ఉన్నత సెక్షన్లకు నిబంధనల ప్రకారం టీచర్లను కేటాయిస్తారు. 11, 12 తరగతులకు పీజీ టీచర్లు బోధిస్తారు.

# ప్రజా సమస్యలు పరిష్కరిస్తాను

(మొదటి పేజీ తరువాయి)

డొంకలు, రోడ్లు, పారిశుధ్య సమస్యలు తదితర అంశాలపై తెనాలి, కొల్లిపర మండలాల నుంచి ప్రజలు విరివిగా ఈ గ్రీవెన్స్ లో పాల్గొని వినతులు అందజేశారు.గ్రీవెన్సుకు విచ్చేసిన సంబంధిత శాఖ అధికారులతో, ప్రజలు ఇచ్చిన అర్జీలు, సమస్యలపై మాట్లాడి వెంటనే పరిష్కరించాలని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ సూచించారు.

కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూమీకున్న సమస్యలు ఏవీ ఉన్న మా దృష్టికి తీసుకు రావాలని సూచించారు.ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాను చెప్పారుమీ సమస్యలపై స్థానిక మంత్రిని ఎమ్మెల్సీ నీ ముందు కలవాలని పరిష్కారం కానీ పక్షంలో తన వద్దకు రావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్, విద్యుత్, రెవెన్యూ, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుంటూరు జి. జి .హెచ్. సమగ్ర అభివృద్ధికి చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

అంశాలపై జరిగిన చర్చపై కేంద్ర గ్రామీణాభివృద్ధి , కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ శంకరవిలాస్ ఆర్వోబీ రహదారి విస్తరణలో భాగంగా ఆసుపత్రి ప్రధాన గేటు వద్ద ఉన్న ట్రాన్స్ ఫార్మర్, ఇతర గదులను పక్కకు మార్చేందుకు నగరపాలక సంస్థ, విద్యుత్ శాఖ అధికారులను సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకోవాలన్నారు. తులసి రామచంద్రప్రభు ఆర్థిక సహాయంతో నిర్మించనున్న సర్వీస్ బ్లాక్ పనులు వెంటనే ప్రారంభించేలా ఇంజనీరింగ్ అధికారులు తుది ప్లానులో మార్పులు లేకుండా మరోసారి నిర్మాణ ఏజెన్సీతో కలిసి పరిశీలించాలన్నారు. పొదిలి ప్రసాద్ అత్యవసర విభాగంలోని గ్రౌండ్ ఫ్లోర్ లో వరద నీరు చేరకుండా నిపుణుల సలహాలు తీసుకొని అవసరమైన పనులు వెంటనే చేపట్టాలన్నారు. జీజీహెచ్ లో ఈ-ఆఫీస్ అమలుకు అవసరమైన కంప్యూటర్లు సాఫ్ట్ వేర్ కంపెనీల సహకారంతో అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనుమతులు లేకుండా ఆసుపత్రులలో ప్రైవేటు వ్యక్తులు అన్నదానాలు చేయటం వలన పారిశుధ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నందున, ప్రస్తుతం అసుపత్రిలో మధురాన్నం ట్రస్ట్ ద్వారా జరుగుతున్న అన్నదానం మినహా మిగిలిన వారు అన్నదానం చేయకుండా చర్యలు తీసుకోవాలని సూపరింటెండెంట్ ను ఆదేశించారు. దాతలు అంతగా సహాయం చేయాలంటే ఆస్పత్రికి అవసరమైన ఇతర పరికరాలకు నిధులు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రిలో సీసీటీవీ కెమేరాల ద్వారా నిరంతరం పటిష్టంగా పర్యవేక్షణ చేయటంతో పాటు పారిశుధ్యం లోపం, ఇతర సంఘటనపై బాధ్యులను గుర్తించి చర్యలు తీసుకునే విధానంను అమలు చేయాలన్నారు. వైద్యులు, ఇతర సిబ్బంది ఖచ్చితంగా సమయపాలన పాటించటంతో పాటు, నిర్లక్ష్యం లేకుండా వైద్యసేవలు అందించేలా పర్యవేక్షించాలని, నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. నాట్కో క్యాన్సర్ సెంటరులో ప్రస్తుతం ఉన్న 120 పడకలతో పాటు అదనంగా మరో 150 పడకలకు విస్తరిస్తున్నందున ప్రభుత్వం కాన్సర్ చికిత్స లెవల్ 1 ఆసుపత్రిగా గుర్తించిందన్నారు. అదే విధంగా నాట్కో కాన్సర్ సెంటరులో మరో 30 రోజుల్లో పెట్ స్కాన్ ను ప్రారంభించనున్నందున దీనికి అవసరమైన సాంకేతిక సిబ్బందిని నియమించుకోవటానికి వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. కార్డియాలజీ విభాగంలో ఈసీజీ, ఓసీటీ మిషను ఏర్పాటుకు రాష్ట్ర వైద్యారోగ్యశాఖ అధికారులను సంప్రదించి చర్యలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంక్ లో జరుగుతున్న అవకతవకలు, మార్చురీ వద్ద రోగుల నుంచి నగదు వసూలుపై వార్త పత్రికల్లో వచ్చిన కథనాలపై పూర్తి స్థాయిలో విచారించి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రిలోని ఫిర్యాదుల పెట్టెలను మూడో పార్టీ సమక్షంలో తెరిపించి అందులో వచ్చిన అర్జీలపై తీసుకున్న చర్యల వివరాలను తదుపరి జరిగే అభివృద్ధి కమిటీ సమావేశంలో తెలియచేయాలన్నారు. ఆసుపత్రిలో వైద్యసేవలు మరింత మెరుగ్గా అందించేందుకు అభివృద్ధి కమిటీ సభ్యులు నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన సూచనలు అందించాలన్నారు.

సమావేశంలో సర్వీస్ బ్లాక్ ను రూ.10 కోట్లుతో నిర్మించనున్న తులసీ రామచంద్ర ప్రభు కు ఎంఓయు పత్రాలను కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్, జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఏ భార్గవ తేజ, శాసనసభ్యులు మహమ్మద్ నజీర్, బూర్ల రామాంజనేయులతో కలసి అందించి, ఆసుపత్రి తరుపున ఘనంగా సన్మానించారు. గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. యశస్వీ రమణ ప్రచురించిన జీజీహెచ్ సుఖీ భవ సమాచార దర్శిని పుస్తకాన్ని ఆవిష్కరించారు.

సమావేశం అనంతరం కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు యుద్ధ ప్రాతిపదికన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. . దీనిలో భాగంగా ప్రతి నెల అసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశమై చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించి అవసరమైన నిర్ణయాలు తీసుకుంటున్నామన్నారు. ఆసుపత్రికి అవసరమైన ఏసీలు సమకూర్చటం, రహదారి విస్తరణ వలన తొలగించిన నిర్మాణాలు పున:ర్ నిర్మించటం, పొదిలి ప్రసాద్ బ్లాక్ లో అత్యవసర మరమ్మత్తు పనులపై చర్చించటం జరిగిందన్నారు. ఈ-హాస్పటల్ కు సంబంధించి అవసరమైన కంప్యూటర్లు సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నాట్కో కాన్సర్

సెంటరులో అదనంగా 150 బెడ్లు తో విస్తరించటంతో పాటు క్యాన్సర్ చికిత్స లెవెల్ వన్ హాస్పిటల్ గా అభివృద్ధి చెందుతుందని, పెట్ స్కాన్ ను త్వరలోనే ప్రారంభించేందుకు అవసరమైన ఉద్యోగులు నియమకానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. తులసీ సీడ్స్ అదినేత, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు తులసి రామచంద్ర ప్రభు నిర్మించనున్న సర్వీసు బ్లాక్ కు కూడా త్వరలో శంస్థాపన చేయబోతున్నామన్నారు. అన్నదానాలు వలన జీజీహెచ్ లో పారిశుధ్యం %నదీ% పాడవుతున్నందున బయట నుంచి ఇతరులను అన్నదానాలను అనుమతించకుండా రోగుల సహాయకులు అవసరమైన భోజనాలు మధురాన్నం ట్రస్ట్ ద్వారా నే నూరు శాతం అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. . ఎవరైనా దాతలు ఉచితంగా ఆహారాన్ని అందించాలనుకుంటే వాటికి బదులుగా వీల్ చైర్ తదితర సౌకర్యాలకు సహకారం అందించాలన్నారు. స్థానిక శాసనసభ్యులు మహమ్మద్ నసీర్ అహ్మద్ హాస్పిటల్ ను హెచ్ ఆర్ డి ఎస్ ను కో-ఆర్డినేట్ చేస్తూ అభివృద్ధి పనులను ముందుకు నడిపిస్తున్నారన్నారు.

సమావేశంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. రమణ యశస్వీ, డియం అండ్ హెచ్ఓ డా. విజయలక్ష్మీ , ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు తులసీ రామచంద్ర ప్రభు, డా.ఎస్టీ రసూల్, డా. పీఎస్ హరిత, డా. విచారపు వెంకట రమణ రావు , జింకాన మెంబర్ డా. పి.వి. హనుమంత రావు , నాట్కో వైస్ ఛైర్మన్ డా. ఎన్. సదా శివరావు , కో ఆర్డినేటర్ వై.అశోక్ కుమార్ , ఆర్ ఎం ఓ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరవధిక సమ్మెలో మున్సిపల్ కార్మికులు

## 59వ రోజుకు మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమ్మె...

నరసరావుపేట మేజర్ న్యూస్ :- సమాజంలో అన్ని రకాల దోపిడీ, అణిచివేత, వివక్షలకు వ్యతిరేకంగా పోరాడి వీటి నుండి శ్రామిక వర్గాన్ని విముక్తి చేసి, పెట్టుబడిదారీ సమాజానికి ప్రత్యామ్నాయంగా కార్మిక వర్గ రాజ్యాన్ని స్థాపించాలనే లక్ష్యంతో పనిచేస్తున్న సిఐటియు ఎన్నో పోరాటాలు చేసి విజయం సాధించిందని అదే మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తుందని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పల్నాడు జిల్లా గౌరవ అధ్యక్షులు షేక్. సిలార్ మసూద్ అన్నారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని ఏపి మున్సిపల్ వర్కర్స్ , ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు పల్నాడు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం 59 వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సిలార్ మసూద్ మాట్లాడుతూ భానుడు నిప్పులు కక్కుతూ రోడ్డు వెంట సెగలు వస్తున్నా, వర్షం కురుస్తున్నా, ఈదురు గాలులు వీస్తున్నా కార్మికులు ప్రదర్శిస్తున్న పోరాట పటిమను అభినందించారు. నెల మొత్తం పని చేసినా 10 నుండి 15 రోజులకు మాత్రమే వేతనాలు చెల్లిస్తున్నారని తాము ఆప్కాస్ లో ఉన్నప్పటికీ సమాన పనికి సమాన వేతనం రూ 21 వేలు ఎందుకివ్వరని ప్రశ్నించారు. పరిసరాల శుభ్రతకు పాటు



పడుతున్న తమ పట్ల అధికారుల నిర్లక్ష్య వైఖరి అవలంభించడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. శ్రమ దోపిడికి గురవుతున్న కార్మికులు కనీస వేతనాలు చెల్లించాలని అడగడం వారి ప్రాథమిక హక్కన్నారు. ప్రతిపక్ష నాయకునిగా ఉన్న సమయంలో తమ పోరాటాలకు మద్దతు తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు నేడు ఆ వైపు వెళుతూ మొహం చాటేస్తున్నారని సమస్య పరిష్కరించాలని అనేక మార్లు కలిసి విన్నవించినా పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ, మున్సిపల్ అధికారులు జోక్యం చేసుకుని న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో కార్మికులు పాల్గొన్నారు.

## కూటమి పరిపాలనపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారు

**జనసేన జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి**

**గుంటూరు, మేజర్ న్యూస్ :**

గత ఐదేళ్ల వైసీపీ దుర్మార్గ పాలన నుంచి విముక్తి పొందిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విజనరీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జననేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు తమ పారదర్శక, జవాబుదారీ పాలనతో సర్వతో ముఖాభివృద్ధి దిశగా ముందుకు తీసుకువెళ్తున్నారని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని అయన తెలిపారు. స్వచ్ఛ భారత్ , స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా శనివారం 22 వ డివిజన్ పరిధిలోని శ్రీనివాసరావు తోటలో అధికారులు, పారిశుధ్య కార్మికులు, స్థానిక సిబ్బందితో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం ప్రదర్శించారు. ఈ సందర్బంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా రాష్ట్రంలో సుపరిపాలన సాగుతుందన్నారు. ప్రతీ నెల మూడో శనివారం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందని హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా జరిగిన ర్యాలీలో అధికారులు




వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజల్లో అవగాహన కల్పించారు. ప్రజలకు ఎలాంటి అనారోగ్య సమస్యలు ఎదురైనా స్థానిక అర్బన్ హెల్త్ సెంటర్లో డాక్టర్ లను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు షేక్ ఆదం , చింతకాయల సాయి , బియ్యం శ్రీను , ప్రసాద్ , ఖాసీం , బీజేపీ నాయకులు అప్పిశెట్టి రంగా, జూపూడి భవాని, నోడల్ ఆఫీసర్ చెన్నంశెట్టి లీలకుమారి, సానిటరీ ఇన్స్పెక్టర్ విజయలక్ష్మి, సచివాలయం సిబ్బంది వరలక్ష్మి , లింగయ్య, ప్రభు , దివ్య , బ్రాహ్మణి , అనూష, మౌనిక, జాన్ వేస్లీ, తిరుపతమ్మ , సుజాత , సుహాసిని , గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రోన్ టెక్నాలజీ పై విద్యార్థులకు అవగాహన సదస్సు



**ఏ ఎన్ యు/ పెదకాకాని మేజర్ న్యూస్ :** కన్సల్టెంట్ ప్లానింగ్ డిపార్ట్మెంట్ గవర్నమెంట్ ఆఫ్ మేఘాలయ వై కిషోర్ చే అవగాహన కార్యక్రమం శనివారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పాత్రికేయ విద్యా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఫోటోగ్రఫీ ఇన్ డ్రోన్ టెక్నాలజీ డిప్లమో కోర్సు విద్యార్థులకు డ్రోన్ టెక్నాలజీపై అవగాహన కార్యక్రమంనుఏర్పాటు చేసినట్లు పాత్రికేయ విద్యా విభాగాధిపతి ఆచార్య కె జ్యోతిర్మయి పేర్కొన్నారు. మేఘాలయ రాష్ట్ర ప్రభుత్వ ప్లానింగ్ డిపార్ట్మెంట్ సలహాదారుడు,నక్ష ప్రాజెక్టు కో- ఆర్డినేటర్ మేఘాలయ జి ఐ ఎస్, యు ఎ వి సెంటర్ సలహాదారుడు ఒకప్పటి ఎ ఎన్ యు పూర్వ విద్యార్థి వై. కిషోర్ ఛాయాచిత్ర గ్రాహకులకు డ్రోన్ టెక్నాలజీలో మెళకువలను నేర్పించారని ఆమె తెలిపారు. శనివారం ఉదయం ఏడు గంటల నుండి 9 గంటల వరకు శిక్షణా కార్యక్రమం జరిగిందని ఆచార్య కె జ్యోతిర్మయి పేర్కొన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఏరియల్ వెహికల్స్ లో డి.జి .సి.ఏ రూల్స్ , రెగ్యులేషన్స్, యు. ఏ .వి.( డ్రోన్స్ )అప్లికేషన్స్, యు .ఏ. వి. బేస్డ్ రిమోట్ సెన్సింగ్ ,గూగుల్ ఎర్త్ ఇంజన్ ఉపోద్ఘాతాలను వివరించారు. యు .ఏ. వి. డేటా ప్రాసెసింగ్ టెక్నిక్స్ ,యు ఏ వి ఫోటోగ్రఫీ, రిమోట్ సెన్సింగ్ మధ్య వ్యత్యాసాలు గురించి, హాండ్స్ ఆన్ ఎక్స్పీరియన్స్ ఇన్ ఏరియల్ మ్యాపింగ్ ల పై అవగాహన కలిగించారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం

**నరసరావుపేట రూరల్, మేజర్ న్యూస్:**

నార్ల ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నరసరావుపేట పట్టణంలోని టీడీపీ 3వ వార్డు సౌజన్యంతో డాక్టర్ రామలింగారెడ్డి మాక్స్ విజన్ కంటి హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు నార్ల మారుతిబాబు శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 18న అనగా ఆదివారం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు నరసరావుపేట పట్టణం, గుంటూరు రోడ్డు లోని నిమ్మతోట వద్ద ఉన్న శ్రీ సిల్మన్ మెమోరియల్, మున్సిపల్ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో శిబిరం నిర్వహించ నున్నట్లు చెప్పారు. ఆరోగ్య శ్రీ, ఇతరత్రా హెల్త్ కార్డులు ఉన్నవారికి ఉచితంగా కంటి ఆపరేషన్ చేస్తారని తెలిపారు. ముఖ్య అతిథులుగా నరసరావు పేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు హాజరవుతారని పేర్కొన్నారు.పూర్తి వివరాలకు 9133667555, 9440213586 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.



## పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

**గుంటూరు, మేజర్ న్యూస్ :**

పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యంతో పాటుఆనంద ఉంటుందని ,జిల్లా పరిషత్ సీఈవో జ్యోతిబసు అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ ఆవరణలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన గృహాలను ఏ విధంగా పరిశుభ్రంగా ఉంచుకుంటారో మనం ఉద్యోగ బాధ్యతలు నిర్వహించే కార్యాలయాలను కూడా పరిశుభ్రంగా ఉంచు కోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఆవరణలో చెత్తాచెదారాన్ని శుభ్రం చేశారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో అకౌంట్స్ ఆఫీసర్ పి శామ్యూల్ పాల్, తోట ఉషాదేవి తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర స్వచ్ఛ దివస్‌లో పాల్గొన్న జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాస రావు

పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్ :





స్వర్ణాంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం లో భాగంగా జిల్లా లోని అన్ని పోలీస్ సబ్ డివిజన్ల పరిధిలో విస్తృత స్థాయిలో శ్రమ దాన కార్యక్రమాలు నిర్వహించిన పోలీస్ సిబ్బంది. జిల్లా ఎస్పీ యొక్క ఆదేశాల మేరకు నరసరావు పేట,సత్తెనపల్లి మరియు గురజాల సబ్ డివిజన్ల పరిధిలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్లు కూడా ఈ స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొని తమ పరిసరాల పరిశుభ్రతకు, ప్రాధాన్యతను సర్కిల్ స్థాయి పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీసులు స్వయంగా పాల్గొని, తమ పరిసరాలను శుభ్రపరిచారు. అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలో పిచ్చి మొక్కలు, చెత్త మరియు వ్యర్థాలను తొలగించి, ప్రజలకు శుభ్రత పై అవగాహన పెంచేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన పల్నాడు జిల్లా పోలీస్ యంత్రాంగం.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పర్యావరణ పరిరక్షణను ప్రధాన లక్ష్యంగా చేసుకుని, పోలీస్ శాఖ ప్రజలకు ఆదర్శంగా నిలుస్తూ ఈ కార్యాచరణలు భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు.

## అంగన్వాడి కేంద్రాలను సందర్శించిన బీజేపీ నేతలు

**మంగళగిరి, మేజర్ న్యూస్:**

నగరంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి కాలనీ అంగన్వాడి కేంద్రం, రత్నాల చెరువులోని 22వ వార్డు సచివాలయాలను శనివారం బీజేపీ నాయకులు సందర్శించారు. అంగన్వాడి కేంద్రాలలో చిన్నపిల్లలకు, గర్భిణీ స్త్రీలకు అందించే పాలు, గుడ్లు, ఫోర్టిఫోడ్ రైస్, చిక్కి, బెల్లం, ఖర్జూరం, అటుకులు, రాగి పిండి, నూనె, ఇలా పది రకాలకు పైగా పౌష్టిక ఆహారం అందిస్తున్నారని సందర్శనలో భాగంగా వారు తెలిపారు. సందర్శించిన వారిలో మంగళగిరి పట్టణ అధ్యక్షులు మునగాల నాగేశ్వరరావు, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు తుల్లిమిల్లి రామకృష్ణ యాదవ్, బీజేవైఎం నియోజకవర్గ కన్వీనర్ జంజనం కార్తికేయన్, పట్టణ ప్రధాన కార్యదర్శి కమలా కృష్ణ, పట్టణ కోశాధికారి సంగేపు రామ మల్లేశ్వరరావు తదితరులు ఉన్నారు



# 20 ఏళ్లకు సరిపడేలా త్రాగునీటి ప్రాజెక్టను సిద్ధం చేస్తున్నాం

## మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్ర శేఖర్

**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :**

గుంటూరు నగరానికి రాబోవు 20 ఏళ్లవరకు త్రాగునీటి సమస్య రాకుండా ప్రాణాళికాబద్దమైన ప్రాజెక్టను పూర్తి చేస్తామని, కేంద్ర గ్రామీనాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్ర శేఖర్ తెలిపారు. శనివారం గుంటూరు నగర పాలక సంస్థ సమావేశం మందిరంలో అమృత్ 2.0 లో నగరానికి మంజూరైన 362.23 కోట్ల నిధులు గూర్చి వివరించి, శంకర్ విలాస్ ఆర్.ఓ.బి నిర్మాణానికి సహకరించిన భవన యజమానులకు చెక్కుల పంపిణీలను మేయర్ కోవెల మూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు, యం.యల్.సి చంద్రగిరి ఏసురత్నం, యం.యల్.ఏ బి. రామాంజనేయులు, మహమద్ నజీర్‌తో కలిసి అందించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ గుంటూరు నగరాన్ని త్రాగునీటి సరఫరా అవసరాల ప్రాతిపదికన మూడు ప్రాంతాలుగా గుర్తించడం జరిగిందన్నారు. ఆయా ప్రాంతాలకు నీరు అందించడానికి కూటమి ప్రభుత్వం రూ.362.23 కోట్ల నిధులను మంజూరు చేసిందని తెలిపారు. గోరంట్ల పైప్ లైన్ ఏర్పాటుకు అమృత్ 2.0 నుంచి రూ.331.10 కోట్లు, అలాగే అమృత్ పాయింట్ల కింద ఉన్న లేఔట్లకు వాటర్ సప్లై నిమిత్తం రూ.32.13 కోట్లను కూటమి ప్రభుత్వం కేటాయించిందన్నారు. విలీన గ్రామాల్లో త్రాగునీటి సరఫరాకు రూ.258 కోట్లు త్వరలో మంజూరు అవ్వబోతున్నా యన్నారు. ప్రస్తుత జనాభాకే, రానున్న 20 ఏళ్ల కాలంలో పెరిగే జనాభా అవసరాలను అంచనావేసి అమృత్ 2.0, ప్రాజెక్ట్ ని నగరంలో అమలు చేస్తామన్నారు. కృష్ణా నది నుంచి నీటిని అమృత్ 2.0 పథకం ద్వారా నేరుగా గోరంట్ల ఏరియాకు సరఫరా తీసుకుంటు న్నామని, కృష్ణా నది దగ్గర నుంచి ఒక పంపింగ్ మెకానిజంతో పాటు గోరంట్ల వద్ద కూడా మరో మెకానిజం ఉంటుందని పేర్కొన్నారు. నీటి సమస్య భవిష్యత్తులో తలెత్తకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృత



నిశ్చయంతో ఈ పరిష్కారం చూపిస్తున్నారు. రూ.360 కోట్లతో గుంటూరు ప్రజల దాహాన్నితీర్చిన టువంటి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ కి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ హౌసింగ్ మంత్రి పి. నారాయణకి, హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామ న్నారు.త్వరలోనే యుజిడి సమస్యకు కూడా తగిన పరిష్కార మార్గాలను చేపడతామన్నారు. అలాగే శంకర్ విలాస్ ఆర్ఓబి నిర్మాణానికి, భూసేకరణ కు సహకరించిన యజమానులు ముందుకు వస్తున్నారని, త్వరలో ఆర్ఓబి పనులు ప్రారభం జరుగుతుందన్నారు. మేయర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమృత్ పథకం ద్వారా రాష్ట్రానికి కేటాయించిన నిధుల్లో గుంటూరు నగర ప్రజల దాహార్తికి శాశ్వత పరిష్కారం దిశగా అధిక మొత్తంలో నిధులను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింద ౕన్నారు.ఎంఎల్ఏ రామాంజనేయులు మాట్లాడుతూ ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు గారు ప్రజలకు ఇచ్చిన హామీలను గెలిచినా ఏడాదిలోనే అమలు చేస్తున్నారన్నారు. అనంతరం శంకర్ విలాస్ ఆర్ఓబి ప్రభావిత భవన యజమనుల్లో అంగీకారం తెలిపిన 23 మందికి రూ.1.15 కోట్ల చెక్ లను అందించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ షేక్ సజిలా, ఎస్ఈ నాగ మల్లేశ్వరరావు, పబ్లిక్ హెల్త్ ఎస్ఈ డి.శ్రీనివాస్, సిటి ప్లానర్ రాంబాబు, సిఎంఓహెచ్ డాక్టర్ అమృతం, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# పర్యావరణ కాలుష్యాన్ని అడ్డుకుంటే ఆరోగ్యం మెరుగు

## నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర

~~**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :**~~

పర్యావరణ కాలుష్యాన్ని అడ్డుకోవడం ద్వారా, దాని ద్వారా ఏర్పడే వేడి వాతావరణంను తగ్గించుకోవచ్చని నగర మేయర్ కోవెల మూడి రవీంద్ర తెలిపారు. స్వర్ణాంధ్ర స్వచాంధ్రలో భాగంగా శని వారం బొంగారాలబీడు హిందూ శ్మశాన వాటిక దగ్గర ఐ.టి.సి ఫినిష్ సంస్థ సౌజన్యంతో మెట్టు అంజిరెడ్డి అందించిన గుడ్డ సంచులను నగర కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి ప్రజలకు అందించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు అధిక ప్రాదాన్యతనిస్తుందన్నారు. ప్రతి నెల 3వ శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర లో ఒక్కో ప్రత్యేక నినాదంతో రాష్ట్ర ప్రజలను స్వచ్ఛత మరియు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములను చేస్తుందన్నారు. ప్రజలు కూడా ఆరోగ్యానికి ప్రమాదకరంగా మారుతున్న ప్లాస్టిక్ వినియోగం మాని వాటి స్తానంలో గుడ్డ సంచులు, జుట్ వంటి ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగించుకోవాలన్నారు. ప్లాస్టిక్ కి ప్రత్యామ్నాయంగా సుమారు 8 వేల గుడ్డ సంచులందించిన మెట్టు అంజిరెడ్డి కి ప్రత్యేక



అభినందనలు తెలుపుతున్నామన్నారు. కమిషనర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రతి 3వ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్రలో భాగంగా ఈ శనివారం బీట్ ది హీట్ నినాదం ఇచ్చిందని, అందుకు తగిన విధంగా నగరంలోని వార్డ్ సచివాలయాల వారీగా ప్రజా ప్రతినిధులు, ప్రజలు, వివిధ స్వచ్ఛంద సంస్థల భాగ స్వామ్యంతో ప్రజలకు వాతావరణ కాలుష్యం, ప్రమాదాలు, నియంత్రణపై అవగాహన కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ షేక్ సజీల, ఐ.టి.సి ఫినిష్ సంస్థ నుండి నారాయణ, పర్యావరణ విద్య నోడల్ ఆఫీసర్ తిరుపతి రెడ్డి, నగర పాలక సంస్థ విభాగాధిపతులు పాల్గొన్నారు.

# కార్మిక దీక్షలకు హ్యూమన్ రైట్స్ సొసైటీ చైర్మన్ మద్దతు

**తాడేపల్లి, మేజర్ న్యూస్:**

ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న న్యాయమైన పోరా టానికి రాష్ట్ర హ్యూమన్ రైట్స్ సొసైటీ చైర్మన్( విజయవాడ) యు జ్ఞానమ్మ దీక్షా శిబిరాన్ని సందర్శించి తన సంపూర్ణ మద్దతు తెలిపారు. కార్మికుల పోరాటం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పులను ప్రభుత్వాలు అమలు జరపాల్సిన బాధ్యత ఉందని వెల్లడించారు.ఏసీసీ కార్మికు లు చేస్తున్న రిలే దీక్షలు శనివారం నాటికి165 వ రోజులకు చేరుకున్నాయి.దీక్షలను సిఐటియు నాయకులు వేముల దుర్గారావు యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్ ప్రారంభించారు. దీక్షలో కె అగ్గయ్య వై సాంబయ్య ఎన్ సుబ్బారావు ఆర్ ఇశ్రాయేలు వి రమణమ్మ కూర్చున్నారు.ఈ సందర్భంగా సిఐటియు నాయకులు వేముల దుర్గారావు మాట్లాడుతూ సిమెంట్ కంపెనీ కార్మికులు ఎంతో పట్టుదలగా 165 రోజులుగా దీక్షలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరైనది కాదని విమర్శించారు. ఎసిసి కార్మికులకు ఎన్నికల



సందర్భంగా నారా లోకేష్ ఇచ్చిన హామీని నిలబెట్టుకునే విధంగా వారి నష్టపరిహార సమస్యను పరిష్కరించాలని దుర్గారావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మె ల నరసింహారావు, బి అంకయ్య, ఆశీర్వాదం, గురవయ్య, నాగేశ్వరరావు,రమాదేవి, బి సూర్యప్రకాశ రావు, ఎస్.కె ఇమాంబి, ఎండి ఇస్మాయిల్, తుపాకుల నాగేశ్వర రావు, దుర్గ భవాని,శివమ్మ,శారద,భవాని పాల్గొన్నారు.

# స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ దివస్

**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్:**




పిడుగురాళ్ల పట్టణ 4వ సచివాలయం పరిధిలో 6వ, 7వ వార్డులోని స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర బీట్ ది హిట్ కార్యక్ర మంలో భాగంగా ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందునా వడ దెబ్బ తగలకుండా తీసు కోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగింది. ఎండకు బయటికి వెళ్లేటప్పుడు గొడుగు వేసుకుని వెళ్లాలని, చిన్నపిల్లలను ఎండకు బయటికి రాకుండా చూసుకోవాలని, ఎక్కువగా ద్రౌపదార్థాలు మంచినీళ్లు, మజ్జిగ ఎక్కువగా తీసుకోవాలని తెలపడం జరిగింది. వీధులను శుభ్రం చేయటం, మురికి కాలువలను శుభ్రం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో 6వ వార్డు అధ్యక్షులు బిజ్జిలి వెంకట్రావు, ఉపాధ్యక్షులు పమిడి శ్రీనివాసరావు, తెలుగు రైతు అధ్యక్షులు టి గోపాలకృష్ణ , పల్నాడు జిల్లా సాధికార సమితి కన్వీనర్ నాయిని కోటేశ్వరరావు, ఆరో వార్డు యూత్ అధ్యక్షులు విజయ్ నాయక్, మైనార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ జానీ (బుల్లెట్) ఆరవార్డు 32 బూతు ఇన్చార్జి బిజ్జిలి ఇజ్రాయిల్, కన్వీనర్ బొండిగం ప్రసాద్, రాము నాయక్, 4వ సచివాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది, ఆర్పీలు, డ్వాక్రా సంఘాలు, టీడీపి, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.


# నకరికల్లు మండలంలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర




**నకరికల్లు, మేజర్ న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్ర బాబు నాయుడు ప్రతి నెలలో మూడవ శనివారము ప్రత్యేక పారిశుధ్య కార్యక్ర మాలు నిర్వహించవలేనని ఆదేశాలు జారీ చేసియున్నారు. అందులో భాగంగా ఈ శనివారం నకరికల్లు ఎంపిడిఓ ఆధ్వర్యంలో మొదటగా మొక్కలు నాటి తదుపరి గుండ్లపల్లి గ్రామపంచాయతీ సచివాలయం భవనం నుండి మెయిన్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి,స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేసి కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపిడిఓ ప్రసంగిస్తూ ఈ శనివారం ప్రత్యేకంగా ఎండ తీవ్రతను మరియు వడదెబ్బను దృష్టిలో ఉంచుకొని వాటిపై తీసుకొని జాగ్రత్తలను గ్రామ ప్రజలకు తెలియజేశారు తదుపరి ఎంపీడీవో గ్రామ పెద్దలు గ్రామపంచాయతీ నందు పనిచేయుచున్న హరితరాయబరులకు నూతన వస్త్రములు మరియు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు తర్వాత ఘన వ్యర్థాల నుండి సంపద సృష్టి కేంద్రం ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ సందర్శించి షెడ్డు యొక్క వాస్తవ పరిస్థితులు పరిశీలించి తడి చెత్త మరియు పొడి చెత్త ఇంటి వద్దనే సాధ్యమైన వరకు వేరు చేయాలని, వర్మి తయారు చేయాలని, షెడ్డు పరిసర ప్రాంతాలలో మొక్కలు పెంపకం జరపాలని,వ్యర్థాలు అనగా అట్టముక్కలు, ప్లాస్టిక్ కవర్లు, వాటర్ బాటిల్స్, వాటర్ గ్లాసులు, ఇనుప వస్తువులు అమ్మి పంచాయతీకి జమ చేయవలేనని, ఎస్ డబ్ల్యూ పిసి సంబంధించిన రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించాలని గుండ్లపల్లి పంచాయతీ కార్యదర్శి షేక్ నూరుల్లా నబి కి తగు సూచనలు జారీ చేయుట జరిగినది.ఇదే విధంగా మండలంలో గల అన్ని పంచాయతీలలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమములు నిర్వహించడం జరిగిందని ఎంపిడిఓ తెలియజేసియున్నారు.

# మే 31నుండి కౌండిన్య ఐఏఎస్ అకాడమీలో బ్యాంకు ఉద్యోగాలకు ఉచిత కోచింగ్

## - డాక్టర్ ఇ.వి.నారాయణ



గుంటూరు, మేజర్ న్యూస్ : పేద, మధ్యతరగతి యువత ఉద్యోగాల సాధనే లక్ష్యంగా స్థాపించబడిన "కౌండిన్య ఐఏఎస్ అకాడమీ" ఆధ్వర్యంలో బ్యాంక్, ఆర్ .ఆర్. బి, ఎస్.ఎస్.సి ఉద్యోగాల పట్ల ఆసక్తిగల నిరుద్యోగులకు ఆయా ఉద్యోగాల పోటీ పరీక్షలకు ఉచిత కోచింగ్ నిర్వహిస్తున్నట్లు కౌండిన్య ఐఏఎస్ అకాడమీ వ్యవస్థాపకులు, చైర్మన్ డాక్టర్ ఇ.వి .నారాయణ శని వారం ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరు జిల్లా ,పెదకాకాని మండలం, వెనిగండ్ల గ్రామ శివారులో గల కౌండిన్యపురంలో ప్రత్యేకంగా పోటీ పరీక్షల శిక్షణార్థం,సేవా దృక్పథంతో నిర్మించిన కౌండిన్య ఐఏఎస్ అకాడమీ భవనంలో మే 31వ తేదీ నుండి కోచింగ్ ప్రారంభమవుతుందన్నారు.

ఈ పోటీ పరీక్షల కోచింగ్‌లో ఆయా పాఠ్యాంశాలలో విశేష అనుభవం గల నిష్ణాతులైన అధ్యాపకులు శిక్షణా తరగతులలో పాల్గొంటారన్నారు. శిక్షణకు వచ్చే అభ్యర్థులు తప్పనిసరిగా క్రమశిక్షణ కలిగి ఉండాలన్నారు .ఉద్యోగం సాధించాలనే ఏకైక లక్ష్యం గలవారే సంప్రదించాలన్నారు. మహిళా అభ్యర్థులకు ఉచిత నివాస వసతి కల్పిస్తామన్నారు. ఆసక్తిగల వారు పై చిరు నామాలో గల కౌండిన్య ఐఏఎస్అకాడమీలో గాని ,మొబైల్ నెంబర్..9966112933లో గాని సంప్రదించ వచ్చునని డాక్టర్ ఇ. వి.నారాయణ ఆ ప్రకటనలో కోరారు.

# తంగళ్ళమూడి గ్రామ సర్పంచ్ అనారోగ్యంతో మృతి

**పెదకాకాని, మేజర్ న్యూస్ :**



మండల పరిధిలోని తంగళ్ళమూడి గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ జిల్లెల్లముడి కిషోర్ శనివారం మృతి చెందారు. గత కొంతకాలం ఆయన అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. పలువురు వైసిపి నాయకులు సంతాపం తెలిపారు.

## ఎండ తీవ్రత పై ప్రజలకు అవగాహన




**మంగళగిరి, మేజర్ న్యూస్:** నగరంలోని ఇందిరానగర్ యూ పి హెచ్ సి సెంటర్‌లో మంగళగిరి ఎయిమ్స్ వైద్య విద్యార్థులు శనివారం బీట్ ది హిట్ కార్యక్రమం నిర్వహించారు. వేసవి కాలంలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎయిమ్స్ వైద్య విద్యార్థులు కళా ప్రదర్శన, ర్యాలీ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసినరాష్ట్ర నోడల్ ఎన్ యు హెచ్ ఎం అధికారిణి జే విజయలక్ష్మి మాట్లాడుతూ... రాష్ట్రస్థాయిలో ఉన్న అన్ని హాస్పిటల్స్ , అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్స్ లలో ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా బీట్ ద హీట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. ఎండ తీవ్రత వల్ల వడదెబ్బ లక్షణాలు, కళ్ళు తిరగటం, అధిక జ్వరం, కండరాల నొప్పులు, చెమటలు పట్టడం, గుండెదడ, వాంతులు, వికారం ఉన్నవారు నీడలో ఉంటూ కొంచెం కొంచెంగా నీరు త్రాగాలన్నారు. అధిక వ్యాధి లక్షణాలతో ఇబ్బంది పడుతున్న వారు వెంటనే సమీపంలోని ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స నిర్వహించుకోవాలని అన్నారు. వేసవిలో వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కలిగిస్తూ ఎయిమ్స్ వైద్య విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శన ను ఆమె అభినందించారు. అనంతరం డాక్టర్ అనూష మాట్లాడుతూ వడదెబ్బ తగిలినప్పుడు వచ్చే లక్షణాలు తీసుకోవలసిన జాగ్రత్తలు ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తూ ఎయిమ్స్ సి ఎఫ్ ఎం వైద్య విభాగ సిబ్బంది ప్రదర్శించిన ప్రదర్శన ప్రతి ఒక్కరిని ఆకట్టుకుందని అన్నారు .అధిక వ్యాధి లక్షణాలతో ఇబ్బంది పడుతున్న వారు వెంటనే మీ సమీపంలో ఉన్న ప్రభుత్వ వైద్య శాలలో చికిత్స నిర్వహించుకోవాలని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీమన్నారాయణ ఎయిమ్స్ నర్సింగ్ ట్యూటర్ కాళేశ్వరి సి ఎఫ్ ఎం డాక్టర్ రాజీవ్ సి ఎఫ్ ఎం హెచ్ ఓ డి డిపార్ట్మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సత్యనారాయణ డాక్టర్ జగదీష్ డాక్టర్ విజయ్ కిషోర్ ఎయిమ్స్ వైద్య సిబ్బంది పట్టణ టిడిపి ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## శ్మశాన వాటికలో మౌలిక వసతులను అభివృద్ధి చేస్తున్నాం

## నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :** మహాప్రస్థాన సేవా సమితి స్ఫూర్తితో గుంటూరు నగరంలోని శ్మశాన వాటికలను మౌలిక వసతులతో అభివృద్ధి చేస్తామని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర తెలిపారు. శనివారం బొంగరాలబీడులోని నగర పాలక సంస్థ హిందూ స్మశానవాటికలో నూతనంగా నిర్మించిన గ్యాస్ ఆధారిత దహనవాటికను, ఫ్రీజర్ రూమ్ ను నగర కమిషనర్ పులి శ్రీనివాసులు మహాప్రస్తానం సేవా సమితి సభ్యులతో కలిసి మేయర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మహాప్రస్థాన సేవా సమితి రాష్ట్రంలోనే తొలిసారి స్తంబాలగరువు స్మశాన వాటికలో ఆధునిక వసతులతో ఆహ్లాదకరంగా అభివృద్ధి చేశారని, అదే స్ఫూర్తితో నగర పాలక సంస్థ నిధులు,దాతల సహకారంతో బొంగరాలబీడు శ్మశాన వాటికలోనూ ఆధునిక వసతులు కల్పించారన్నారు. హైదరాబాదు, కేరళలో పలు నగ రాల్లో సమితి సభ్యులు పర్యటించి, గ్యాస్ ఆధారిత దహన వాటిక ఏర్పాటుకు కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో దశల వారీగా అన్నీ స్మశానాలను అభివృద్ధి చేస్తామన్నారు. శ్మశాన వాటికలోకి రావాలి అంటే తటపటాయించే పరిస్థితుల్లో మహాప్రస్తానం సేవా సమితి పార్కుల కంటే మిన్నగా అభివృద్ధి చేస్తూ ఆహ్లాదకరంగా తీర్చి దిద్దారన్నారు. బొంగరాలబీడులో నగర పాలక సంస్థ నుండి రూ.99.50 లక్షలు 14 ఆర్థిక సంఘం నిధులు, సేవా సమితి దాతల ద్వారా సేకరించిన నిధులతో రాజమండ్రి తరువాత గుంటూరులోనే గ్యాస్ ఆధారిత దహనవాటికను ఆధునిక వసతులతో ఏర్పాటు చేశారన్నారు. గుంటూరు నగరంలో మహా ప్రస్తానం చేస్తున్న కృషికి ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ షేక్ సజీల, యస్.ఈ నాగామల్లేస్వర రావు, సిటీ ప్లానర్ రాంబాబు, యం.హెచ్.ఓ డాక్టర్ రవి బాబు, ఈ.ఈ సుందర రామి రెడ్డి, మహాప్రస్తాన సేవా సమితి సభ్యులు వై.లక్ష్మణ రావు, వై.అంకమ్మ చౌదరి, యల్. విజయసారధి, కె. రమణయ్య, వై. నాగేశ్వర రావు, కే. మాలకొండయ్య, ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ బకాయిలు చెల్లించండి



**తెనాలి, మేజర్ న్యూస్**

మండల పరిధిలోని సంగం జాగర్లమూడి ఉపాధి హామీ బకాయిలు చెల్లించాలని ,కౌలు రైతులకు యజమానితో సంబంధం లేకుండా కౌలు కార్డు ఇచ్చే విధంగా చట్ట సవరణ చేయాలని, రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతూ ఈనెల 20వ తేదీన అన్ని మండల కేంద్రాలలోను, అన్ని సచివాలయాలు వద్ద జరిగే నిరసన కార్యక్రమాలు జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మలకా శివసాంబిరెడ్డి విజ్ఞప్తి చేశారు. శనివారం తెనాలి రూరల్ మండలం సంగం జాగర్లమూడి గ్రామంలో ఉపాధి పని ప్రదేశాన్ని పరిశీలించి ఉపాధి కూలీలను సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధి కార్మికులు మాట్లాడుతూ చేసిన పనికి బిల్లు రాలేదని మేము ఎలా జీవించాలని ఆవేదన వ్యక్తం చేశారు .అలాగే ప్రభుత్వం నిర్ణయించిన కనీస వేతనం కూడా రావటం లేదని వాపోయారు. ఉపాధి కార్మికులుగా చిన్న సన్నకారు రైతులను ఉన్నామని మేము రైతు మిత్ర గ్రూప్ ద్వారా పొదుపు కట్టామని కానీ మాకు ప్రభుత్వం నుంచి బ్యాంకు లోన్ రావడంలేదని తెలిపారు .ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టిందని రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇవ్వటం లేదని దీనితో ప్రధానంగా కౌలు రైతులు అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఉపాధి పనిలోనైనా టైముకు డబ్బులు వస్తాయి అని పనికి వస్తున్నారని ఇక్కడ కూడా చేసిన పనికి వారాల తరబడి డబ్బులు చెల్లించకుండా ఇబ్బంది పెడుతున్నారని విమర్శించారు. ప్రభుత్వం ఉపాధి హామీకి బడ్జెట్లో 2 లక్షల కోట్ల రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఉపాధి కార్మికులకు బిల్లులు రాకపోతుంటే ఈ శాఖ మంత్రి అయినటువంటి పవన్ కళ్యాణ్ పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు , అలాగే కౌలు రైతులకు చిన్న సహకార రైతులకు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకపోవడం ఇబ్బందులు పడుతున్నారని ఈ సంవత్సరం పొగాకు, మిర్చి తదితర పంటలకు గిట్టుబాటు ధర లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడాల్సిన దుస్థితికి నెట్టి వేయబడుతున్నారని తెలిపారు. అలాగే పేద రైతులు పొదుపు సంఘాలు ఏర్పాటు చేసుకొని రైతు మిత్ర గ్రూపుల ద్వారా బ్యాంకులలో డబ్బును పొదుపు చేసుకున్నారని వారికి లోన్లు ఇవ్వటం లేదని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పేద రైతులకు పొదుపు సంఘాల ద్వారా వారు దాచుకున్న డబ్బును లోన్ రూపంలో రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ఈ నెల 20వ తేదీన మండల కేంద్రంల వద్ద సచివాలయాలు వద్ద జరిగే ఆందోళన కార్యక్రమాల్లో ఉపాధి కార్మికులు చిన్న, సన్నకారు రైతులు ,కౌలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.





వినుకొండ పట్టణంలో ప్రధాన కూడలి శివయ్య స్థూపం సెంటర్లో అక్రమణలు పెరిగిపోయి ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ సమస్యను కొంతమేర తగ్గించేందుకు శివయ్య స్థూపం వద్ద ముందుగా ప్రభుత్వ గదులు తీసివేసి, అనంతరం అక్రమణలను శుక్రవారం రాత్రి కొంతమేర తొలగించిన మున్సిపల్ అధికారులు.

**– వినుకొండ, మేజర్ న్యూస్**

## తహాశీల్దార్ సమీక్షా సమావేశం

**వినుకొండ మేజర్ న్యూస్**





నూతన కార్డులు, కార్డుల్లో చేర్పులు, మార్పులు పై కార్డుదారులకు అవగాహన కల్పించి, సమాచారం అందించాలి. వినుకొండ మండల తహసీల్దార్ కార్యాలయంలో శనివారం మండలంలోని రేషన్ డీలర్లతో తహాశీల్దార్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తహాశీల్దార్ సురేష్ మాట్లాడుతూ పలువురు రేషన్ డీలర్లు కార్డు దారులకు రేషన్ సరుకులు సక్రమంగా పంపిణీ చేయడంలేదని ఫిర్యాదులు వస్తున్నాయని,రేషన్ సరుకులు సక్రమంగా పంపిణీ చేయని డీలర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తామని హెచ్చరించారు.ప్రభుత్వం పరంగా నూతనంగా కార్డుల మంజూరు కోసం, మరియు కార్డుల్లో చేర్పులు, మార్పులు కోసం, కార్డు దారులకు అవగాహన కల్పించి, ప్రజలకు సమాచారం అందించాల్సిన బాధ్యత రేషన్ డీలర్ల పై ఉందని సూచించారు.

## ఈపూరు ఎక్సేంజ్ స్టేషన్లో స్వర్ణాంధ్ర స్వేచ్ఛాంధ్ర నిర్వహించిన ఎక్సేంజ్ సిఐ

**ఈపూరు మేజర్ న్యూస్**

వినుకొండ నియోజకవర్గం లోని ఈపూర్ పట్టణంలో "స్వర్ణఆంధ్ర స్వచ్ఛఆంధ్ర" కార్యక్రమంను ఈపూర్ ప్రోహిబిషన్ మరియు ఎక్సైజు స్టేషన్ లో నిర్వహించడం జరిగింది. ఈ మూడో శనివారం "స్వర్ణఆంధ్ర స్వచ్ఛఆంధ్ర" కార్యక్రమంను "బీట్ ది హీట్" కాన్సెప్ట్ ను ప్రధాన అంశంగా చేసి జరపడం అయ్యింది. ఈ సందర్భంగా వేసవికాలంలొ తీసుకోవలసిన జాగ్రత్తలు మీద , పరిసరాల పరిశుభ్రత మీద, వ్యర్థాల రిసైక్లింగ్ గురించి అవగాహన కల్పించడం తో పాటు "స్వర్ణఆంధ్ర స్వచ్ఛఆంధ్ర" ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రోహిబిషన్ మరియు ఎక్సైజు ఇన్స్పెక్టర్ డి. వెంకటేశ్వర్లు, ప్రతి ఒక్కరు వేసవికాలంలొ అధిక వేడి, వడగాడ్పులు బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు, ఎలక్ట్రాల్ కలిపిన నీరు అవసరం మేరకు తీస్కుంటూ ఉండాలని, టోపీలు, గొడుగులు, తగలపాగాలు వాడాలని, చల్లదనాన్ని ఇచ్చే దుస్తులు ధరించడం ద్వారా ఎండ వేడిమిని నివారించవొచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోహిబిషన్ మరియు ఎక్సైజు సబ్ ఇన్స్పెక్టర్ కె. శ్రీనివాసరావు, సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# యదేచ్ఛగా ప్రభుత్వ భూముల ఆక్రమణ...

అనుమతులే లేకుండా స్థిరాస్తి వ్యాపారం... అక్రమార్కులకు వరంగా మారిన అధికారుల నిర్లక్ష్యం...జిల్లా బోయ సంక్షేమ సంఘం అధ్యక్షులు దగ్గు నరసింహారావు  యడ్లపాడు, మేజర్ న్యూస్: ప్రభుత్వ భూముల పరిరక్షణలో అధికారుల అలసత్వం భూ అక్రమార్కులకు వరంగా మారిందనీ దీంతో ప్రభుత్వ భూములు కాలక్రమం లో పరాధీనం అవుతున్నాయి అని దీనికి కారణం ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్య ధోరణే కారణమని గుంటూరు జిల్లా బోయ సంక్షేమ సంఘం అధ్యక్షుడు దగ్గు నరసింహారావు ఆరోపించారు. అంతేగాకుండా భటవృత్తి ఇనాందారులకు సంబంధించిన భూములు కూడా అధికారుల అండదండలతో  హస్తగతం చేసుకుని స్థిరాస్తి వ్యాపారం చేస్తున్న విషయాలు కూడా తనదృష్టిలో ఉన్నాయన్నారు.మండలంలోని బోయపాలెంగ్రామంలో జరిగిన ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన పాత్రికేయుల సమావేశం లో మాట్లాడారు.ఈ సమావేశం లో ఆయన మాట్లాడుతూ  గతంలో ప్రభుత్వం భవిష్యత్తు అవసరాలకు ఉపయోగపడేలా గ్రామాల్లో కొంత భూమిని రిజర్వు చేసి ఉంచిందనీ వీటిని నిరుపయోగంగా ఉంచకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీలకు షరతులతో కూడిన పట్టాలు మంజూరు చేసిందిఅని తెలిపారు. ప్రభుత్వ అవసరాలకు అనుగుణంగా ఈ పట్టాలను ఎప్పుడైనా రద్దు చేసుకునే అవకాశంప్రభుత్వానికివున్నదని తెలిపారు.ఇలా పట్టాలు పొందిన వారు భూములను క్రయ విక్రయాలు చేయటానికి, స్వార్జితం కింద మార్చటానికి అనుభవదారులకు హక్కులు కల్పించలేదన్నారు ఈ నిబంధన తుంగలోతొక్కి కొందరు ఇష్టానుసారం క్రయవిక్రయాలు జరుపుతున్నారు అని ఆరోపించారు. అధికారులు నిబంధనలు అతిక్రమించి భూముల మూల స్వరూపాన్ని మార్చి రికార్డుల్లో నమోదు చేస్తున్నారన్న సమాచారం తనవద్దవుందన్నారు.. నాడు రిజర్వు చేసిన భూముల అసలు ఉద్దేశానికి ప్రభుత్వ అధికారులుతిలోదకాలు ఇచ్చారన్నారు.. యడ్లపాడు మండలం వంకాయలపాడు రెవెన్యూ పరిధిలో సర్వే నంబర్ 482లో వివిధ సబ్ డివిజన్లలో అధికారులు ఈ విధమైన మార్పులు, చేర్పులు చేశారనీ , సదరు సర్వే నంబర్ లోకి సుమారు 15 ఎకరాల భూమిని ప్రభుత్వం గతంలో నిరుపే దలకు షరతులతో కూడిన పట్టాలను పంపిణీ చేసింది. కొందరు అక్రమా ర్కులు ఆ భూమిని నిబంధలనకు విరుద్ధంగా కొనుగోలు చేసినట్లు ఫోర్జరీ డాక్యుమెంట్లు సృష్టించి అడ్డగోలుగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారనీ, అనంతరం రెవెన్యూ రికార్డుల్లో వారి పేర్లు నమోదు చేయించుకున్నారన్నారు. అదేవిధంగా వంకాయలపాడు రెవెన్యూ పరిధి లోని సర్వే నంబర్ 4లో 13.5 ఎకరాల భట వృత్తి దారుల ఈనాం భూమిని కొందరు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారనీ ,దానికి సంబంధించి పూర్తి సమాచారం తనవద్ద వుందని తెలిపారు. దీనిలో సీఆర్డీఏ, స్థానిక పంచా యతీ అనుమతులు లేకుండా స్థిరాస్తి వెంచర్లు చేశారుఅని పేర్కొన్నారు. .అసలే అనుమతులు లేవు!! ఆపై ప్రభుత్వ, ప్రైవేట్ నిర్మాణాలు ....? మండల పరిధి లోని వంకాయలపాడు పంచాయితీ లోని బోయపాలెం లో భట వృత్తి ఇనాం భూములకు సంబంధించిన సర్వే నంబర్ 4 లో కొందరు పెద్దలు అనుమతులు లేకుండానే నూలు మిల్లు నిర్మించడమే కాకుండా కొంత మేర భూభాగానికి వెంచర్లు వేసి విక్రయాలు జరిపి జేబులు నింపుకున్నారని జిల్లా బోయ సంక్షేమ సంఘం అధ్యక్షులు దగ్గు నరసింహారావు ఆరోపించారు. ఇంకా ఆయన మాట్లాడుతూ చిలకలూరిపేట జమీందార్ రాజా మానురి వెంకట హనుమంతరావు 1867 వ సంవత్సరంలో వంకాయలపాడు గ్రామంలో భటవృత్తి నిమిత్తం సర్వే నంబర్ 4 లో 13 ఏకరాల 6 సెంట్లు భూమిని ఇనామ్ గా అప్పటి ఎస్టీ ట్రైబల్ బోయలకు ఇవ్వడం జరిగిందన్నారు.1956 లో యబాలేషన్ యాక్ట్ వచ్చినప్పటికీ అప్పటి కరణాలు అక్షర జ్ఞానం లేని.బోయలకు ఈ విషయం చెప్పకుండా వచ్చిన అవకాశాన్ని ఆసరాగా తీసుకుని సర్వే నంబర్ 4.కు సంబంధించిన భటవృత్తి ఇనాం రికార్డ్ లో బోయ ల పేర్లు పూర్తిగా తొలగించారని తెలిపారు. బోయ భటుల పేర్లు వుండవలసిన రికార్డులలో అగ్రవర్ణాల కు చెందిన ఓ మహిళ పేరు చేర్చడం జరిగిందనితెలిపారు.25-6-1956 ఇనామ్ బి రిజిస్టర్ లో ఈ మహిళకు భర్త పేరు గానీ ఊరు పేరు గానీ లేదన్నారు. రైతు వారి. పట్టా (ఫారం 8) లో అనుభవదారుని కాలం లో వున్న పేరు కు తండ్రి పేరు ,ఊరు పేరు లేవన్నారు.ఇప్పటి వరకు ఈ భూములకు రైతు వారి టైటిల్ డీడ్ లేదని, అలాంటప్పుడు ఈ భూములకు క్రయ విక్రయాలు ఎలా జరుగుతాయి అని ప్రశ్నించారు.కాబట్టి ఇప్పటివరకు జరిగిన రిజిస్టరు అన్ని కూడా బోగస్ అని తెలిపారు.






ఈ సర్వే నంబర్ కు సంబందించి సమాచారహక్కు చట్టం2005 ప్రకారం ఏపి సి ఆర్ డి ఏ, పల్నాడు జిల్లా పరిశ్రమలశాఖ,చీఫ్ కమిషనర్ ఆఫ్ సేల్ టాక్స్ అధికారులను సమాచారం కోరగా ఏపి సి ఆర్ డి ఏ అధికారులు మా కార్యాలయ రికార్డ్ లు ప్రకారం సర్వే నంబర్ 4 లో ఎటువంటి లే ఔట్ లకు అనుమతి  ఇచ్చి వుండలేదని,పల్నాడు జిల్లా పరిశ్రమల శాఖ అధికారులు  ఈ సర్వే నంబర్ లో మిల్లు నిర్మాణానికి ఎటువంటి అనుమతులు మంజూరు చేయలేదని,చీఫ్ కమిషనర్ ఆఫ్ సేల్ టాక్స్ అధికారులు ఎటువంటి సమాచారం ఇవ్వలేదన్నారు.అధికారులు అందరూ ఇచ్చిన సర్టిఫైడ్ కాపీ లు అన్ని నావద్ద పక్కాగా వున్నాయనితెలిపారు.అనుమతులు ఏమి లేకుండానే నూలు మిల్లు నిర్మాణం చేసిన యాజమాన్యం తనకున్న ఆర్థిక,రాజకీయ పలుకుబడి,అండదండలతో ఎలాంటి అనుమతులు లేకుండా నకిలీ పత్రాలతో నిర్వహణ కొనసాగిస్తున్నదన్నారు. సమాచారహక్కు చట్టం ద్వారా సేకరించిన సమాచారం తో సర్వే నంబర్ 4 లో వున్న భూమి  నూలు మిల్లు యజమాని ది కాదని నూటికి నూరు శాతం భటవృత్తీ ఇనాందారులదని ఆయన తెలిపారు. పై సర్వే నంబర్ లో ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి సుప్రియ నులుమిల్లు యాజమాన్యం సరైన దృవపత్రాలు కూడా ఇవ్వలేదన్న సమాచారం తనవద్ద వుందన్నారు.అంతేకాకుండా భటవృత్తి ఇనాం దారులకు కేటాయించిన భూమిని తాకట్టు పెట్టి జాతీయ బ్యాంకులలో కొన్ని కోట్ల రూపాయలు ఋణాలు పొందినట్లు సమాచారం తన వద్ద ఉందని,ఇప్పటికైనా అధికారులు నిద్రమత్తు వీడి సర్వే నంబర్ 4 లో వున్న భూములను స్వాధీనం చేసుకొని బోయలకు న్యాయం చేయాలని కోరారు.లేని పక్షంలో న్యాయం కోసం న్యాయ స్థానాన్ని ఆశ్రయిస్తామని తెలిపారు.

## త్రికోటేశ్వర స్వామి ఆలయంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవి దంపతులు ప్రత్యేక పూజలు



**వినుకొండ, మేజర్ న్యూస్:**

ప్రముఖ పుణ్యక్షేత్రం కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి ఆలయంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు  లీలావతి దంపతులు శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన చీఫ్ విప్ జీవి  దంపతులకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి మూలవిరాట్కు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. లోక కళ్యాణార్థం, ప్రజల శ్రేయస్సు కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు వారికి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జీడీసీసీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు  నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## విజ్ఞాన్స్ యూనివర్సిటీ అధ్యాపకుడికి డాక్టరేట్



**చేబ్రోలు, మేజర్ న్యూస్ :**

చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ ధరంసోత్ భూపాల్ నాయక్ అనే అధ్యాపకుడికి సీఎస్ఈ విభాగంలో తమ యూనివర్సిటీ పీహెచ్‌డీ పట్టా అందించిందని వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ " ఫెడరేటెడ్ లెర్నింగ్ ఫ్రేమ్‌వర్క్ ఫర్ ప్రైవసీ, సెక్యూరిటీ అండ్ ట్రస్ట్ ఇన్ వెహికులర్ నెట్‌వర్క్స్" అనే అంశంపై ఆయన పరిశోధన చేశారని తెలియజేశారు. ఈయనకు విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని అడ్వాన్స్ సీఎస్ఈ డిపార్ట్‌మెంట్‌కు చెందిన ప్రొఫెసర్ దొండేటి వెంకటేశులు గైడ్‌గా వ్యవహరించారని పేర్కొన్నారు. ఈయన తన పరిశోధనలో భాగంగా 2 ఎస్‌సీఐ, 1 స్కోపస్ పేపర్లు పబ్లిష్ చేశారని వెల్లడించారు. పీహెచ్‌డీ పట్టా పొందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ ధరంసోత్ భూపాల్ నాయక్‌ను వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది అభినందించారు

## వేడిని తగ్గించి ఆరోగ్యాన్ని కాపాడుకుందాం

**చేబ్రోలు, మేజర్ న్యూస్ :**

ఆరోగ్యాన్ని కాపాడుకోండి ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ శనివారం (వేడిని ఓడించండి) బీట్ ద హిట్ సేఫ్ అండ్ హెల్దీ ఇన్ సమ్మర్ అనే నేపథ్య అంశంతో గ్రామాల్లోని ప్రధాన వీధులలో ర్యాలీలు మానవహారాలు ప్రతిజ్ఞలు చేశారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామపంచాయతీలలో ఈ కార్యక్రమాలు జరిగాయని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎ ఉమాదేవి తెలిపారు . శనివారం గుండవరంలో గ్రామ సర్పంచ్ చుక్క సాయి నాగేంద్రమ్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు . ముఖ్య అతిధిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎ ఉమాదేవి పాల్గొని మాట్లాడుతూ మనిషి శరీరంలో , పర్యావరణంలో కావలసిన వేడిని మించి అధిక వేడి చేరడం వలన సాధారణ పరిస్థితులలో మార్పులు జరిగి అనారోగ్య ప్రమాదాలు ఏర్పడతాయని అన్నారు. ఎండ తీవ్రత , వేడి ఒత్తిడి యొక్క ప్రమాద కారకాలు తప్పుకునేందుకు పాటించాల్సిన అంశాలను వివరిస్తూ వేడి తీవ్రత లేని సమయాల్లో పలచని కాటన్ దుస్తులు ధరించి పనిచేసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ తమ వెంట త్రాగునీరు ఉంచుకోవాలని , తమ పని సమయంలో ఎండ తీవ్రత లేని విధంగా చూసుకోవాలని అన్నారు . ఇటీవల అనారోగ్యమునకు గురైన వారు కానీ చిన్నపిల్లలు వృద్ధులు కానీ ఊబకాయ ఇతర కారణాలు కలిగిన వ్యక్తులు ఎండ తీవ్రతకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని వడదెబ్బ సమస్య ఏర్పడితే స్థానిక డాక్టర్ ను సంప్రదించాలని సూచించారు . ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల పరిసరాలలో ఎండ తీవ్రత నుండి తప్పుకునేందుకు నెట్ లాంటి ఏర్పాట్లు చేసుకోవాలని , ప్రతి ఇంటిలో ఒక చెట్టును నీడ ఉండటం మంచిదని సూచించారు. అనంతరం గ్రామంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి కార్యక్రమంలో పాల్గొన్న వారికి చల్లని నీటిని అందించారు . రోడ్డు ప్రక్కన మొక్కలు నాటారు. కార్యక్రమంలో తహసీల్దార్ కె శ్రీనివాస శర్మ , ఈవో. పి. ఆర్.ఆర్. డి టి ఉషారాణి ఏఈఆర్డబ్ల్యూఎస్ పి శ్రీనివాసరావు ఏపీడీ డ్వామా , ఏపీఎం శ్రీలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి వై. సౌజన్య ఎస్బీఎం మండల కోఆర్డినేటర్ , తెదేపా మండల అధ్యక్షులు మైలా వెంకటరామరాజు ఐసిడిఎస్ సూపర్వైజర్లు గ్రామ ప్రజలు నాయకులు పాల్గొన్నారు .

## పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పనిచేయడం మనందరికీ గర్వకారణం

**-ఘనంగా జనసేనపార్టీ సీనియర్ నాయకులు తిరుమలశెట్టి కొండలరావు జన్మదినోత్సవ వేడుకలు**

మంగళగిరి, మేజర్ న్యూస్:

అభ్యుదయ నాయకుడు పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పని చేయడం మనందరికీ ఎంతో గర్వకారణమని, ప్రతి ఒక్కరూ రాజకీయ చైతన్యం కలిగి ఉండాలని జనసేన పార్టీ నాయకులు చందు సాంబశివరావు అన్నారు. శుక్రవారం రాత్రి మంగళగిరి లో జనసేన పార్టీ సీనియర్ నాయకులు తిరుమలశెట్టి కొండలరావు జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు చందు సాంబశివరావు మాట్లాడుతూ... భారతదేశానికే పవన్ ఒక వాయిస్ లా ఉన్నారని, ఆయన నాయకత్వంలో పని చేయడం మనందరికీ గర్వకారణంగా ఉందన్నారు. అన్ని పరిస్థితుల్లో పొలిటికల్ వ్యూతో ఆలోచించ కూడదన్నారు. సమాజం గురించి, దేశం గురించి ఆలోచించాలన్నారు. నేడు తిరంగా జరుపుకుంటున్నామంటే దాని వెనుక ఎందరి త్యాగం ఉందో గమనించాల్సిన అవసరం ఉందన్నారు. పవన్ కళ్యాణ్ చాలా స్పెషల్ పర్సనాలిటీ కలిగిన వ్యక్తి అని, అటువంటి అభ్యుదయ నాయకుడి నాయకత్వంలో పనిచేస్తున్న ప్రతి జనసైనికుడికి గర్వకారణంగా ఉంటుంద న్నారు. ఏ కుల సంఘానికి నాయకత్వం వహిస్తున్నా అల్టిమేట్ గా రాజకీయ పార్టీల్లో



పనిచేసే చైతన్యం కావాలన్నారు. పార్టీలు ఏమైనప్పటికీ చైతన్యవంతమైన నాయకత్వాన్ని ప్రజలకు ఇవ్వాలన్నారు. రాజకీయాలు అంటే అంట రానివి అని... రాజకీయాలు అంటే చెత్త...అని మంచి మనుషులు పక్కకు తప్పుకోవాలని ప్రయత్నిస్తున్నారని, అటు వంటి మేధావులు రాజకీయాల నుంచి పక్కకు తప్పుకుంటే డర్టీ పీపుల్ నాయకత్వం వహించాల్సి వస్తుంద న్నారు. రాజకీయ ప్రభావం లేని డెమోక్రసీ ఉండదని, అలాంటి ప్రజాస్వామ్యంలో ఉన్న మనం మనకు తెలిసినా... తెలియక పోయినా.. .భాగస్వాములైనా.... భాగస్వాములు కాకపోయినా ఆ ప్రభావం సమాజంపై పడుతుందన్నారు. రాజకీయంగా ప్రతి ఒక్కరూ చైతన్యం కలిగి ఉండాలని, నచ్చిన పార్టీలో పని చేసుకోవచ్చునన్నారు. అయితే తాను ఒక జనసేన కార్యకర్తగా ప్రతి ఒక్కరినీ జనసేన పార్టీ లోకి ప్రత్యేకంగా ఆహ్వానిస్తున్నామన్నారు. ప్రభుత్వం అంటేనే లీగల్ ప్రక్రియ అని, అటువంటి లీగల్ ప్రక్రియ లో లీగల్ గా ఆలోచిస్తేనే సమాధానాలు దొరుకుతాయని అన్నారు. నీవు అలా...నేను ఇలా...అంటే అది గందరగోళానికి దారి తీస్తుందని, ఆ గందరగోళంలోనే కొందరు పబ్బం గడుపుకుంటారన్నారు. ఇటువంటి మంచి ఆలోచన చేసే సమయాన్ని కల్పించిన బర్త్ డే భాయ్ కొండలరావు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు తిరుమల శెట్టి కొండలరావు మాట్లాడుతూ... మన నాయకుల శ్రమతో కూటమి పార్టీ అధికారంలోకి వచ్చిందని చెప్పడానికి ఎటువంటి సందేహం లేదన్నారు. రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ మంగళగిరిని అభివృద్ధి చేసేందుకు ఎంతగానో కృషి చేస్తున్నారని, ఆయన చేస్తున్న అభివృద్ధిలో భాగస్వామ్యం వహించి అడుగులు ముందుకు వేయాలన్నారు. రానున్న రోజుల్లో జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు నాయకులతో కలిసి తన వంతు కృషి చేస్తానన్నారు. తన జన్మదినోత్సవ వేడుకలకు విచ్చేసి ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి కొండలరావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, ఆప్కో మాజీ ఛైర్మన్ గంజి చిరంజీవి, మునగ పాటి వెంకట మారుతీరావు, సామల నాగేశ్వరరావు, పసుపులేటి శ్రీనివాసరావు, రంగిశెట్టి రమేష్, కట్టెపోగు బసవరావు, అంబటి తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## వాతావరణం లో వేడిని తగ్గించేందుకు చెట్లను పెంచాలి

**- జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కె ఖాజావలి వెల్లడి**

గుంటూరు, మేజర్ న్యూస్ : భూ వాతావరణంలో వేడిని తగ్గించేందుకు చెట్లును విరివిగా నాటి పచ్చదనం పెంపొందించటంతో పాటు, గ్రీన్ ఎనర్జీ వినియోగాన్ని పెంచాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి తెలిపారు.శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజా వలి, జిల్లా విపత్తు నిర్వహణ ప్రాజెక్టు మేనేజరు లక్ష్మీ కుమారి తో కలసి పాల్గోన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర %-% స్వచ్ఛాంధ్రా కార్యక్రమంలో భాగంగా ఈ నెల బీట్ ది హీట్ కాన్సెప్ట్ పై అవగాహన కల్పించటం జరుగుతుందన్నారు. పర్యావరణంలో అధిక వేడికి కారణమయ్యే ఏసీలను, ఎనర్జీతో పనిచేసే ఫ్యాన్లు, లైట్లు, ఇతర ఉపకరణాలు పొదుపుగా వినియోగించాలన్నారు. ప్రస్తుత వేసవి ఎండలు దృష్ట్యా ప్రభుత్వ కార్యాలయాలకు గ్రీవెన్స్, ఇతర పనులపై వచ్చే ప్రజలు వేచి ఉండే ప్రాంతాల్లో నీడ కల్పించటంతో పాటు, అవసరం మేరకు మంచినీరు, మజ్జిగ అందుబాటులో ఉంచాలన్నారు.

18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.
ఇట్లు... పి. బాలు ( చిన కొండయ్య )
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777

## ప్రతి కార్యకర్తకు భరోసా జనసేన సభ్యత్వ నమోదు

**బోనబోయిన శ్రీనివాస యాదవ్**



గుంటూరు, మేజర్ న్యూస్

శనివారం జనసేన పార్టీ సభ్యత్వ నమోదు సంబంధించిన కిట్లు పంపిణీ కార్యక్రమం జనసేన పార్టీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూజనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దేశంలో ఏ రాజకీయ పార్టీ కూడా చేయని విధంగా కార్యకర్తల సంక్షేమాన్ని ఆలోచించి ప్రతి కార్యకర్తకు, వారి కుటుంబానికి భరోసా అదేవిధంగా విధంగా సభ్యత్వ నమోదు తో పాటు రూ.5 లక్షలు బీమా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమం ప్రతి కార్యకర్తకు భరోసా నింపే విధంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రియాశీలక సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని రూపొందించిన విధానాన్ని చూస్తేనే పవన్ కళ్యాణ్ కి కార్యకర్తల పట్ల ఉన్న చిత్తశుద్ధి ఎటువంటిదో తెలియజేస్తుందని అన్నారు. అలాగే వాలంటీర్లు అందరూ ఎంత చక్కగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారో అదేవిధంగా కిట్ల పంపిణీ కార్యక్రమం కూడా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం వాలంటీర్లకి కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కిట్లలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా క్రియాశీలక వాలంటీర్లకు పంపిన లెటర్ సందేశాన్ని క్రియాశీలక వాలంటీర్లకు బోనబోయిన చదివి వినిపించారు. అనంతరం వారికి పార్టీ అధ్యక్షుల వారు పంపిన సందేశపు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన వార్డు అధ్యక్షులు, జనసేన పార్టీ నగర నాయకులు, జిల్లా కమిటీ నాయకులు జనసైనికులు పాల్గొన్నారు.